సాక్షి ఒడిశా
శనివారం । 9 । సెప్టెంబర్ । 2023



శ్రీ మందిరం ఆదాయం లెక్కింపు

నగదు	రూ. 3,15,720
బంగారం	2.50 గ్రాములు
వెండి	48.9 గ్రాములు

- భువనేశ్వర్/పూరీ



దివ్యాంగ క్రీడాకారులకు సత్కారం

ఇటీవల ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ బ్లైండ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ - ఐబీఎస్ఏ వరల్డ్ గేమ్స్-2023లో విశేష ప్రతిభ ప్రదర్శించి విజేతలుగా నిలిచిన ఏడుగురు మంది దివ్యాంగ (అంధులు) క్రికెట్ ఆటగాళ్లను ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సత్కరించారు. - 8లో.

అపార్టుమెంట్‌పై నుంచి పడి ఒడిశా కార్మికుడి మృతి

అచ్యుతాపురం(అనకాపల్లి): అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం కుమారపురంలో శుక్రవారం ఓ అపార్టుమెంట్‌పై నుంచి జారి పడి ఒడిశా రాష్ట్రం నల్లిపూర్‌కు చెందిన మాలిక్ మనోజ్(28) మృతి చెందాడు. ఈయన బతుకు దెరువు నిమిత్తం వచ్చి ఇక్కడ హోటల్ పనిచేస్తూ అపార్టుమెంట్‌లో నివసిస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. అతడికి భార్య, పాప ఉన్నారు.

న్యూస్‌రీల్

కుమార్తె మృతిపై తల్లి ఆందోళన



నవోదయ విద్యాలయం ఎదుట బైఠాయించిన విద్యార్థిని తల్లి సుమేసినీ గోమాంగో

పర్లాకిమిడి: తన కుమార్తె అనుమానాస్పద మృతికి కారణాలు తేల్చాలని.. రెండు నెలలు గడుస్తున్నా కేసులో ఎటువంటి పురోగతీ లేదని తల్లి ఆందోళనకు దిగింది. బెత్తగుడ జవహర్ నవోదయ విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని సౌదామిని రైయితో (15) ఈ ఏడాది ఫిబ్రవరిలో క్యాంపస్‌లో అనుమానాస్పదంగా మృతి చెందింది. మృతిపై దర్యాప్తు చేయాలని పలు మార్లు సౌదామిని తల్లి సుమేసిని గొమాంగో కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేసింది. స్పందించిన ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. దర్యాప్తు మొదలై రెండు నెలలు గడుస్తున్నా కేసు ముందుకు సాగని కారణంతో నిరసన తెలుపుతూ శుక్రవారం నవోదయ ప్రధాన గేట్‌కు తాళం వేసి బైఠాయించింది. న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదని గొమాంగో విలేకర్లకు తెలిపారు.

ఆక్రమణల తొలగింపు



హటపాదర్‌లో ఆక్రమణలు తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

జయపురం: జయపురం మున్సిపల్ అధికారులు ఆక్రమణలపై ఉక్కుపాదం మోపారు. కాలువలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించారు. మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు హటపాదర్(సంతతోట)లో పలు ఆక్రమణలపై అధికారులు శుక్రవారం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. చట్టవిరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ నరేంద్రకుమార్ మహంతి హెచ్చరించారు. కాలువలపై నిర్మాణాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. తొలగింపు అనంతరం కాలువలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో 8 వ వార్డు కౌన్సిలర్ దేవేంద్ర చౌదురి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ భవానీ హల్ద, పి.జగదీశ్వరరావు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యానికి ఆవు బలి



ఉమ్మర్ కోట్ లో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఆవు

కొరాపుట్: విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఓ మూగజీవి ప్రాణాలు కోల్పోయింది. నబరంగ్‌పూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ పట్టణంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచెలేని కారణంగా గురువారం ఓ ఆవు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందింది. ప్రహరీని ఏర్పాటు చేయాలని పలుమార్లు ప్రజలు అభ్యర్థిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

హత్య కేసు నిందితుడి అరెస్టు

జయపురం: జయపురంలోని వెటర్నరీ కాలనీ నివాసి బిపిన్ బహదూర్ హత్య కేసులో ప్రధాన నిందితుడిని అరెస్టు చేసినట్లు జయపురం పట్టణ పోలీసు అధికారులు శుక్రవారం తెలిపారు. బొయిపరిగుడ సమితి కదమగుడ గ్రామానికి చెందిన ప్రత్యూషకాంత దాస్(25)ను ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు. ఫైనాన్స్ కంపెనీలో తీసుకున్న రుణం విషయంలో వీరిద్దరి మధ్య తగువు జరిగిందని, దీంతో ఆగ్రహించిన దాస్, బిపిన్ బహదూర్‌ను హత్య చేసి పరారైపోయాడని తెలిపారు. గత నెల 12న బహదూర్ డ్యూటీకి వెళ్తుండగా రింగ్ రోడ్డు స్టాక్ యార్డు సమీపంలో ప్రత్యూష్‌కాంత దాస్ బహదూర్‌ను ఆపి టాటా ఫైనాన్స్‌లో కారు కోసం తీసుకున్న లోను ఇన్‌స్టాల్‌మెంట్ కట్టాలని అడగ్గా అది కాస్తా వాగ్వాదానికి దారి తీసింది. దీంతో బహదూర్‌ను ప్రత్యూష్‌కాంతదాస్ కత్తితో పొడిచి పారిపోయాడు. స్థానికులు బాధితుడిని జయపురం కేంద్రాస్పత్రికి తరలించగా అక్కడ నుంచి విశాఖ తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ 14వ తేదీన బిపిన్ మరణించాడు. మృతుడి సోదరుడు ఫిర్యాదు చేయగా పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బుధవారం ప్రత్యూషకాంత దాస్ బమినిగాం ప్రాంతంలో ఉన్నాడని తెలిసి అరెస్టు చేశామన్నారు.

ఆనందోత్సవం

శ్రీకృష్ణ జన్మాష్టమి అనంతరం జరిగే నందోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నల్లనయ్య జననం, బుట్టలో నది దాటడం తదితర ఘటనలను సాంప్రదాయ గీతాలతో ఆలపిస్తూ ప్రదర్శించారు. పలుచోట్ల చిన్నారుల వేషధారణల పోటీలు ఆకట్టుకున్నాయి. ఉట్టికొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



రాయగడ: విజేతలతో నిర్వాహకులు



కొరాపుట్: నందాహండిలో నందోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



రాయగడ: పోటీల్లో పాల్గొన్న చిన్నారులతో నిర్వాహకులు




రాయగడ: శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారి ప్రజ్ఞ గాడో



చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన తృణ ధాన్యాల అంతర్జాతీయ సదస్సు సన్నాహక సమావేశం

తృణమే.. ధనము

- తృణ ధాన్యాల సాగుపై విస్తృత ప్రచారం
- నవంబర్‌లో ప్రపంచ స్థాయి సదస్సు



భువనేశ్వర్: తృణ ధాన్యాల సాగుపై ప్రభుత్వం విస్తృత ప్రచారం కల్పించాలని నిర్ణయించింది. ఈ ధాన్యాల సాగు, ఆహార ఉత్పాదన ఇతరేతర అనుబంధ కార్యకలాపాల పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వం మిల్లెట్ మిషన్ వంటి బృహత్ పథకాల్ని విజయవంతంగా అమలు చేస్తోంది. ఈ లక్ష్య సాధనలో అంచెలంచెలుగా ఎదుగుతూ తృణ ధాన్యాల ఆహార పదార్థాల వినియోగం, ఉత్పాదన కార్యకలాపాల్ని విశ్వ వ్యాప్తం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఈ ఏడాది నవంబరు నెలలో 2 రోజులపాటు ప్రపంచ స్థాయి సదస్సు నిర్వహణకు సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనా అనుబంధ విభాగాల ఉన్నతాధికారులతో సమావేశమై తాజా సన్నాహాలను ప్రత్యక్షంగా సమీక్షించారు.

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తృణ ధాన్యాల ఆహార సంస్కృతిని ప్రోత్సహించేందుకు అంతర్జాతీయ సదస్సు నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది నవంబర్ 9, 10 తేదీల్లో స్థానిక జనతా మైదాన్ వేదికగా ఈ సదస్సు జరగనుంది. తృణ ధాన్యాల ప్రాచుర్యంపై 2 రోజుల సదస్సు రైతులు, ఉత్పత్తిదారులు, పంపిణీదారులను ప్రోత్సహిస్తుంది. 2023 అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరంగా గుర్తించటంతో ఈ సదస్సు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనా నేతృత్వంలో రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ సన్నాహక సమావేశం నిర్వహించారు. తృణ ధాన్యాల గృహ వినియోగాన్ని పెంచడంతో పాటు, ప్రాంతీయ తృణ ధాన్యాల పరిరక్షణ, ప్రచారం, పంటకోత, తదనంతర ప్రాథమిక ఉత్పాదన సంస్థలు, ప్రజా పంపిణీ వ్యవస్థ (పీఎస్‌డీ), ఇంటిగ్రేటెడ్‌లో మిల్లెట్‌లను చేర్చడం వంటివాటిపై చర్చించారు. సమన్వయ శిశు అభివృద్ధి పథకం (ఐసీడీఎస్), మధ్యాహ్న భోజనం (ఎండీఎం), సంక్షేమ హాస్టళ్లలో తృణ ధాన్యాల వినియోగం ప్రోత్సహించి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మిల్లెట్ ఆధారిత ఉత్పత్తి మార్కెట్లు, ఎగుమతులను సులభతరం చేయడం ఈ అంతర్జాతీయ సదస్సు ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు.

ఒడిశా మిల్లెట్ మిషన్‌లోని రైతులు, మహిళా స్వయం సహాయక బృందాలు, ఇతర వాటాదారుల విజయగాథలు ఈ సదస్సులో ప్రదర్శిస్తారు. ఇది కంపెనీలు, సూక్ష్మ, లఘు, మధ్య తరహా పారిశ్రామికవేత్తలు (ఎంఎస్ఎంఈ), రైతు ఉత్పత్తి సంస్థ (ఎఫ్‌పీఓ), మహిళా స్వయం సహాయక బృందాలు (డబ్ల్యూఎస్‌హెచ్‌జీ) మధ్య మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల కోసం మార్కెట్ సంబంధాలను ఇది సులభతరం చేస్తుంది. సదస్సు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా మినుము ఉత్పత్తి, వ్యవసాయ పద్ధతులు, విలువ ఆధారిత ఉత్పత్తి రంగంలో తాజా పరిశోధనలపై దృష్టి సారించాలని ప్రధాన కార్యదర్శి నొక్కి చెప్పారు. మినుములను పోషకమైన, ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహార ఎంపికగా విద్యార్థులు, వినియోగదారులకు అవగాహన కల్పిస్తూనే విద్యా సంస్థలు, ఆరోగ్య సంరక్షణ సంస్థలు హోటల్ అసోసియేషన్లతో ఒప్పందం సహకారానికి ఇది అవకాశం కల్పిస్తుందని వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరబింద పాఢి తెలిపారు. కొరాపుట్ జిల్లా కుంద్రా మండలానికి చెందిన రైమతి ఘురియా, మయూర్‌భంజ్ జిల్లా మతియాగఢ్ గ్రామానికి చెందిన సుబాష్ మొహంతా సెప్టెంబర్ 9న న్యూఢిల్లీలో జరిగే జీ20 సమ్మిట్‌లో ప్రపంచ నాయకులతో మిల్లెట్‌లపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.

అసెంబ్లీని ముట్టడిస్తాం

- సేవా శ్రామికుల నిర్ణయం



సమావేశంలో అధ్యక్షుడు ప్రమోద్ మహంతి తదితరులు

జయపురం: తమ డిమాండ్ల సాధన కోసం రానున్న విధానసభా సమావేశాల సమయంలో అసెంబ్లీని ముట్టడించాలని జయపురం, గగణాపూర్‌లోని సేవా పేపరు మిల్లు శ్రామిక సంఘాల సమన్వయ కమిటీ తీర్మానించింది. శాసన సభ్యులందరికీ తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అందజేయాలని, అలాగే జయపురంలో క్రియానుష్టాన కమిటీ నేతృత్వంలో పట్టణంలో గల అన్ని సంఘాలు, సంఘటనలతో సమావేశం ఏర్పాటు చేసి ఆందోళన విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు జయపురంలోని శ్రామిక భవనంలో పేపరుమిల్లు శ్రామిక సంఘం, విశ్రాంత శ్రామిక సంఘాల నాయకులు శుక్రవారం సమావేశమయ్యారు. ఉభయ సంఘాల అధ్యక్షులు, ప్రముఖ కార్మిక నేత ప్రమోద్ కుమార్ మహంతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యాజమాన్యం అనుసరిస్తున్న విధానం, శ్రామిక సమస్యలపై చర్చించారు. అధ్యక్షుడు ప్రమోద్ మహంతి మాట్లాడుతూ.. శ్రామికుల పట్ల యాజమాన్యం నిరంకుశంగా వ్యవహస్తోందని ఆరోపించారు. 2020 ఫిబ్రవరి 26వ తేదీన నూతన యాజమాన్యం మథర్ అర్ధ రిషోర్స్ ప్రైవేటు కంపెనీ మిల్లు బాధ్యతలు చేపట్టిందన్నారు. మిల్లు నడిపేందుకు ఇండస్ అండ్ ఇండ్ బ్యాంక్ నుంచి రూ. 150 కోట్లు రుణం తీసుకున్నప్పటికీ మిల్లును సక్రమంగా నడపలేకపోవడంతో ఈ ఏడాది జూలై 14వ తేదీ నుంచి ఉత్పత్తి నిలిచి పోయిందని వివరించారు. గత ఐదు నెలలుగా శ్రామికులకు జీతాలు చెల్లించటం లేదన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీన మిల్లు ప్రధాన గేటుకు తాళాలు వేసి ప్రధాన అధికారిని ఘెరావ్ చేయటంతో ఒక నెల జీతం పర్మినెంట్ శ్రామికులకు ఇచ్చారని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, సెక్యూరిటీ గార్డులకు నేటి వరకు జీతాలు చెల్లించకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాన్ని మిల్లు నడిపేందుకు వినియోగించి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదన్నారు. తమ సమస్యలను వివరిస్తూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు లేఖలురాసినా ప్రయోజనం లేకపోయిందన్నారు. ఈ నేపథ్యంలోనే రానున్న శాసనసభల సమయంలో విధాన సభ ముందు ఆందోళనకు నిర్ణయించామని స్పష్టం చేశారు. సమావేశంలో సంఘ నేతలు ప్రదీప్ పంజియ, బొణమాలి పాత్రో, బసంత బెహర, అలేక్ పాత్రో, ఉమా శతపతి, డి.పి.అగస్తి, అజయ బల్ పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్



అరెస్టయిన నిందితుడు

పర్లాకిమిడి: జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ల ఆదేశాల మేరకు అధికారులు శుక్రవారం ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రెండు చోట్ల చేపట్టిన తనిఖీల్లో 40 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు. ఆర్.ఉదయగిరి బ్లాక్ చెలిగడ నుంచి శ్రీకాకుళం జిల్లా పలాసకు 25 కిలోల గంజాయిని స్కూటీపై తరలిస్తుండగా ఎక్సైజ్, పోలీసుశాఖ సిబ్బంది భీంపూర్ రైల్వే గేటు వద్ద పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ మార్కెట్‌లో ఐదు లక్షల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. మరో కేసులో కాశీనగర్ పోలీసులు 15 కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఈ రెండు కేసుల్లో పట్టుబడిన డి.బుల్‌బుల్, సుబేల్ లిమ్మాని అరెస్టు చేసి జిల్లా సెషన్స్ కోర్టుకు తరలించినట్టు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌కుమార్ సాహు తెలిపారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆందోళన



కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న బీకేఎంయూ నాయకులు

పర్లాకిమిడి: పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతోపాటు పట్టాలు అందజేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ సంఘ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గజపతి జిల్లా కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. జిల్లాలోని అయిదోమైలు, ఉప్పలాడ, పర్లాకిమిడి శివార్లలో ఉన్న బెత్తగుడ, దేవితి గ్రామాలలో పలువురు వ్యాపారులు ప్రభుత్వ స్థలాలు లీజుకు తీసుకుంటున్నారని.. వాటిని పేదలకు పంచిపెట్టాలని నాయకులు కోరారు. లేకుంటే ఈ నెల 15వ తేదీన వాటిని తాము ఆక్రమించుకుంటామని బీకేఎంయూ రాష్ట్ర కార్యదర్శి సురో జెన్నా ప్రకటించారు. ఆందోళన కార్యక్రమంలో బీకేఎంయూ జిల్లా కార్యదర్శి జోన్న సుభాష్ చంద్రరావు, సంయుక్త కార్యదర్శి త్రైలోక్య నాథ్, సంకర్ బారిక్, ఎం.జగన్నాథం పాల్గొన్నారు. అనంతరం ఇళ్లులేని 150 మంది పేదల పేర్లతో కూడిన జాబితాను డిప్యూటీ కలెక్టర్‌కు అందజేశారు.



డిప్యూటీ కలెక్టర్‌కు వినతిని అందజేస్తున్న నాయకులు



మాట్లాడుతున్న బీకేఎంయూ నాయకుడు సుభాష్ చంద్రరావు

కూలిన బతుకులు

- తెలంగాణలో సెంట్రింగ్ కూలి ముగ్గురు కూలీలు మృత్యువాత
- నేడు స్వస్థలాలకు మృతదేహాలు



ప్రమాదం జరిగిన భవనం ఇదే



సోనియా కుటుంబ సభ్యులు



సోమా బోడనాయిక్ కుటుంబసభ్యులు



సోనియా చలాన్ (ఫైల్)



సోమా బోడనాయిక్ (ఫైల్)



సానాయ బోడనాయిక్ (ఫైల్)

మల్కన్‌గిరి: తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో భవనం సెంట్రింగ్ కూలి మల్కన్‌గిరికి చెందిన ముగ్గురు కూలీలు మృత్యువాత పడ్డారు. మృతులు మల్కన్‌గిరి జిల్లాలోని ఖోయిర్‌పుట్ సమితి బోండాఘట్టీ ముదిలిపొడ పంచాయతీ బొడ్డపోడ గ్రామానికి చెందిన సోనియా చలాన్, సోమా బోడ నాయక్, సానాయ బోడ నాయక్‌లుగా గుర్తించారు. గురువారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంలో సోనియా, సోమాలు సంఘటనా స్థలంలోనే మృతి చెందగా.. సానాయ ఆస్పత్రికి తరలించే క్రమంలో మృతిచెందినట్లు మృతులు బంధువులు తెలిపారు. శుక్రవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను మల్కన్‌గిరికి తరలించనున్నారు. భవన నిర్మాణ కాంట్రాక్టర్ పరారీలో ఉన్నట్టు అక్కడ పోలీసులు తెలిపారు. కూలికోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్నారని.. మాకు దిక్కెవరంటూ మృతుల కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు.

క్లుప్తంగా

అదుపుతప్పిన బస్సు



ప్రమాదానికి గురైన బస్సు

కొరాపుట్: కొరాపుట్ ఘాట్ రోడ్డులో ఓ ప్రైవేటు బస్సు శుక్రవారం ప్రమాదానికి గురైంది. కొరాపుట్ జిల్లా సిమిలిగుడ నుంచి సంబల్‌పూర్ వెళ్తున్న బుల్‌బుల్ సంస్థకు చెందిన బస్సు అదుపు తప్పి కొండను ఢీకొని పక్కకు వాలిపోయింది. దీంతో అందులో ఉన్న ప్రయాణికులు హాహాకారాలు చేస్తూ భయంతో బస్సు నుంచి దిగిపోయారు. జాతీయ రహదారి 26పై ఈ ఘటన జరిగింది.

'విద్యార్థులు జీవితం విలువ గుర్తించాలి'

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు జీవితం విలువ గుర్తించాలని హైదరాబాద్‌కు చెందిన కలామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్‌లెన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, లైఫ్‌స్కిల్స్ ట్రైనర్, రచయిత నరేష్ ఇండియన్ అన్నారు. శ్రీకాకుళం ప్రభు త్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్క రోజు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత క్రమ శిక్షణ, లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. లోపాలు ఉంటే సరిదిద్దుకునే వారు జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్తారని, నిర్లక్ష్యంగా వ్యవహరించేవారు వెనుకబడిపోతారని అన్నారు. అనుకూల వాతావరణం సృష్టించుకోవటం, అవసరమైన అంశాలు పట్టించుకోవటం, అనవసర విషయాలు విస్మరించడం నేర్చుకోవాలన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ

టెక్కలి రూరల్: మండలంలోని జగన్నాథపురం గ్రామం వద్ద శుక్రవారం ఒక లారీ అదుపు త ప్పి గ్రామం మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. మెళియాపుట్టి నుంచి టెక్కలి వైపు క్రేన్‌ను తీసుకువస్తున్న ఒక లారీ జగన్నాథపు రం గ్రామం సమీపంలోకి వచ్చే సరికి అదుపు తప్పి రోడ్డు పక్కగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో రెండు స్తంభాలు విరిగిపోయాయి. విద్యుత్ వైర్లు తెగి పడిపోయాయి. అయితే ఈ సమయంలో సమీపంలో ఎవరూ లేక పోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. విద్యుత్ వైర్లు తెగిపడటంతో కరెంట్ అంతరాయం ఏర్పడింది. వెంటనే స్పందించిన విద్యుత్ శాఖాధికారులు మరమ్మత్తులు చేపట్టారు.

అంబేడ్కర్ వర్సిటీ పాలకమండలి సభ్యురాలిగా పేడాడ



పేడాడ రమణికుమారి

మద్రిపాలెం (విశాఖ): శ్రీకాకుళంలోని బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలిగా వైఎస్సార్ సీపీ సీనియర్ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, వైఎస్సార్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, స్పీకర్ తమ్మినేని సీతారం, మంత్రి బొత్స సత్యనారాయణ, మంత్రి ధర్మాన ప్రసాదరావు, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్‌కు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జీవీఎంసీ 51వ వార్డులోని ఆమె నివాసంలో పలు వురు రమణికుమారిని కలిసి అభినందించారు.

గవర్నర్ దృష్టికి వర్సిటీ ప్రగతి



గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న బీఆర్ఏయూ వీసీ వెంకటరావు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ప్రగతిని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్‌కు వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు వివరించారు. విశాఖపట్నం పోర్టు అతిథి గృహంలో శుక్రవారం సాయంత్రం గవర్నర్‌ను వీసీ కలిసి సత్కరించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని, అకడమిక్‌గా బలోపేతం చేయాలని, స్నాతకోత్సవాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని గవర్నర్ సూచించినట్లు వీసీ చెప్పారు.

'నేత్రదానానికి ముందుకు రావాలి'

అరసవల్లి: నేత్రదానానికి స్వచ్ఛందంగా ముందుకురావాలని తద్వారా అంధత్వ నివారణ సాధ్యమవుతుందని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి బి.మీనాక్షి పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 25 నుంచి ఈనెల 8 వరకు ఈ పక్షోత్సవాలను నిర్వహించారని, నేత్రదానంపై కుటుంబసభ్యులు అవగాహన పెంచుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణాధికారి డాక్టర్ త్రినాథరావు, రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు జీజీహెచ్ నేత్రవిభాగాధికారి నిర్మలాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ క్రీడాకారులకు సత్కారం



ఐబీఎస్ఏ ప్రపంచ క్రీడా పోటీల్లో విజేతలతో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్



ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదు పురస్కారం అందుకున్న స్వర్ణ పతక విజేత ఫులా సోరెన్



ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదు పురస్కారం అందుకున్న రజత పతకం విజేత నకులా బొడానాయక్

భువనేశ్వర్: ఇటీవల ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ బ్లైండ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ – ఐబీఎస్ఏ వరల్డ్ గేమ్స్–2023లో విశేష ప్రతిభ ప్రదర్శించి విజేతలుగా నిలిచిన ఏడుగురు మంది దివ్యాంగ (అంధులు) క్రికెట్ ఆటగాళ్లను ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సత్కరించారు. స్వర్ణం సాధించిన భారత మహిళా జట్టులో భాగమైన పద్మినీ టుడు, బసంతి హంసదా, జిలి బెరువా మరియు ఫులా సోరెన్‌లకు ముఖ్యమంత్రి ఒక్కొక్కరికి రూ. 20 లక్షల చొప్పున నగదు బహుమతిని ప్రదానం చేశారు. ఈ పోటీల్లో రజత పతకం సాధించిన భారత పురుషుల జట్టులో ఉన్న మహ్మద్ జాఫర్ ఇక్బాల్, నకుల బొడొనాయక్, పంకజ్ భుంయ్యాలకు ముఖ్యమంత్రి రూ. 15 లక్షల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. ఆటగాళ్ల అద్భుతమైన ప్రతిభ, అంకితభావం, కృషి అందరికీ స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి కొనియాడారు.

'సర్పంచ్‌ల డిమాండ్లు పరిష్కరించాలి'



కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్తున్న సర్పంచ్‌లు

పర్లాకిమిడి: ప్రజాప్రతినిధులైన సర్పంచ్‌ల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని గజపతి జిల్లా స్థాయి సర్పంచ్‌ల మహాసంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు ప్యాలస్ వీధి నుంచి కలెక్టరేట్ వరకూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోని 149 గ్రామ పంచాయతీల నుంచి సర్పంచ్‌లు ఆందోళనలో పాల్గొన్నారు. సర్పంచ్‌లకు ప్రభుత్వం అందిస్తున్న రూ.50 లక్షల నిధులు నేరుగా సమితి అభివృద్ధి అధికారి (బీడీవో)కి వెళ్తున్నాయి. బీడీవో సంతకం చేసిన తర్వాతే పంచాయతీ అభివృద్ధి పనులకు ఆమోదం తెలుపుతున్నారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేయాలని, సర్పంచ్‌లకు గౌరవ వేతనం రూ.2,350 నుంచి నెలకు రూ.30 వేలకు పెంచాలని కోరారు. సర్పంచ్‌లకు ఇద్దరి సంతానం ఉంటే అనర్హత వేటు నిబంధన తొలగించాలని, జీవన బీమా రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. గ్రామ పంచాయతీలకు 5వ రాష్ట్ర ఆర్థిక మండలి నిధుల వ్యవస్థను పెంచాలని, పీడీఎస్ మరియు తాగునీరు, పరిశుభ్రత వంటి విభాగాలను అప్పగించాలని జిల్లా సర్పంచ్‌ల మహాసంఘం అధ్యక్షురాలు సంఘమిత్రా శోబోరో డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే సెప్టెంబర్ 15 నుంచి 29 వరకూ ప్రతీ సమితి కార్యాలయం ఎదుట ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం కార్యదర్శి జిఖరియా రైతో, సహ కార్యదర్శి శ్రీధర్ ప్రధాన్, కోశాధికారి జేమ్స్ రైకా తదితరులు పాల్గొన్నారు.

ఒడిశా పాయికా అకాడమీ, పరిశోధన కేంద్రం ఏర్పాటుకు ఆమోదం



అకాడమీ ఏర్పాటు ప్రకటించిన ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్

భువనేశ్వర్: ఖుర్దా జిల్లాలో ఒడిశా పాయికా అకాడమీ, పరిశోధన కేంద్రం ఏర్పాటు కానుంది. దీనికి ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆమోదం తెలిపారు. రాష్ట్ర ఒడియా భాష, సాహిత్యం, సంస్కృతి శాఖ ఆధ్వర్యంలో గురు కేలూ చరణ్ మహాపాత్ర ఒడిస్సీ పరిశోధనా కేంద్రం తరహాలో ఈ కేంద్రం స్థాపిస్తారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మక పాయికా పరంపర సామూహిక వికాసానికి ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుంది. పాయికా సంస్కృతి సామూహిక అభివృద్ధితోపాటు శిక్షణ, పరిశోధనలకు ప్రత్యేక పాఠ్యాంశాలుగా విద్య, శిక్షణ, పరిశోధన కార్యక్రమాలు చేపడతారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేస్తారు. ప్రస్తుతం ఈ కేంద్రం గొడొ ఖుర్దాలో తాత్కాలికంగా పని చేస్తోంది. పూర్తి స్థాయిలో ఈ కేంద్రం ఏర్పాటు కోసం వీలైనంత త్వరగా స్థలాన్ని గుర్తించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) దాఖలు చేయాలని ఖుర్దా జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి ఆదేశించారు.

చారిత్రాత్మకం పాయికా విప్లవం

1817 సంవత్సరంలో ఖుర్దా నేలలో బక్షి జగబంధు విద్యాధర మహాపాత్రో నాయకత్వంలో పాయికా ఉద్యమానికి బీజం పడింది. ఆంగ్లేయుల తరిమివేతకు పాయికా విప్లవకారులు తొలుత ఉద్యమించారు. ఇది పాయికా విప్లవంగా చరిత్రలో నిలిచి పోయింది. సిపాయిల తిరుగుబాటు కంటే ఎంతో ముందుగా ఈ విప్లవం జరిగినట్లు చారిత్రాత్మక ఆధారాలు ఉన్నందున ఇదే తొలి భారత స్వాతంత్ర సమరంగా గుర్తించాలని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. ఆంగ్లేయుల తరిమివేతకు పాయికాలు సమైక్యంగా నడుం బిగించి జాతీయ స్థాయిలో తొలిసారిగా ఉద్యమించారు. పాయికా పరంపర విలువల పరిరక్షణతో వీరి ఉద్యమం పూర్వాపరాల పరిశోధన మరిన్ని చారిత్రాత్మక ఆధారాలు వెలుగులోకి తెచ్చేందుకు ఒడిశా పాయికా అకాడమీ, పరిశోధన కేంద్రం మార్గం సుగమం చేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. పాయికా సంప్రదాయం ఒడిశా చరిత్రలో ఉజ్వలమైన అధ్యాయంగా అభివర్ణిస్తూ, దాన్ని పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పేకాటరాయుళ్లు అరెస్టు



అరెస్టయిన పేకాటరాయుళ్లను చూపిస్తున్న పోలీసులు



పోలీసులు సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలు



హింజిలికాట్ పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు, 8 సెల్‌ఫోన్లు, పేక కట్టలు

బరంపురం: గంజాం జిల్లా హింజిలికాట్‌లో గత కొద్దిరోజుల నుంచి రహస్యంగా నడుస్తున్న జూదం అడ్డాపై పోలీసులు శుక్రవారం దాడిచేసి 8 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. ఐఐసీ అధికారి అభిమన్య దాస్ తెలిపిన వివరాల మేరకు.. హింజిలికాట్ పోలీసుస్టేషన్ పరిధి రాజతుట్టా వీధిలో ఒక ఇంటిపై పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఒక ప్రత్యేక బృందంగా ఏర్పడి, జూదం అడ్డాపై దాడులు చేపట్టి 8 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. వారి దగ్గర నుంచి 8 సెల్‌ఫోన్లు, 7 బైక్‌లతో పాటు రూ.2.37 లక్షల నగదు మరియు 2 పేక కట్టలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా బెల్లగుంటా రోడ్డులోని ఒక ఇంటిలో కొద్దిరోజుల నుంచి రహస్యంగా నడుస్తున్న జూదం అడ్డాపై బంజనగర్ పోలీసులు దాడిచేసి, రూ.29,390 నగదు స్వాధీనం చేసుకున్న ఘటన స్థానికంగా సంచలనం రేపింది. పేకాటరాయుళ్లు తప్పించుకోగా 4 సెల్‌ఫోన్లు, 2 పేక ముక్కల కట్టలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ప్రజల దృష్టి మళ్లించేందుకే అసత్య ప్రచారాలు

● కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి



టెక్కలి: చంద్రబాబు అవినీతిపై ఐటీ శాఖ నోటీసులు ఇవ్వడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోందని, దీనిపై జిల్లా ప్రజల దృష్టిని మళ్లించేందుకు తనపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు చేసిన కుంభకోణంతో జిల్లాలో గల టీడీపీ నాయకుల్లో భయం మొదలైందని ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులపై బురదజల్లే ప్రయత్నంలో భాగంగా తాను టీడీపీలో చేరుతున్నట్లు సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. రానున్న రోజుల్లో జిల్లాలో టీడీపీ మనుగడ పూర్తిగా ప్రశ్నార్థకంగా మారుతుందని కృపారాణి వెల్లడించారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబంతోనే తన రాజకీయ జీవితం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఈ రోజు దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయని కృపారాణి పేర్కొన్నారు. తనపై టీడీపీ నాయకులు చేసిన తప్పుడు ప్రచారాలపై వైఎస్సార్ కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కృపారాణి తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు

● విశాఖలో జిల్లా వాసి దుర్మరణం



మృతుడు రాంబాబు (ఫైల్)

గోపాలపట్నం (విశాఖ): పీఎఫ్ పని మీద శ్రీకాకుళం జిల్లా నుంచి విశాఖ వచ్చిన ఓ యువకుడిని కారు రూపంలో మృత్యువు కాటేసింది. ఎన్ఏడీ సమీపంలోని కాకానినగర్ జాతీయ రహదారిపై పంజాబీ దాబా వద్ద గురువారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలివీ..

శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం గోవిందపురానికి చెందిన పందిరి రాంబాబు(28) నరసన్నపేటలోని ఓ ప్రైవేట్ కళాశాలలో అకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. పీఎఫ్ కార్యాలయంలో పని ఉండడంతో అతని స్నేహితుడు పెద్దిని మన్మథతో కలిసి గురువారం రాత్రి విశాఖ వచ్చారు. బుచ్చిరాజుపాలెం రెడ్డి వీధికి చెందిన అతని స్నేహితుడు సురేష్ ఇంటికి వెళ్లారు.

అర్ధరాత్రి సమయంలో వీరి ముగ్గురూ బైక్‌పై పంజాబీ దాబాకు భోజనానికి వెళ్లారు. ఈ క్రమంలో బైక్‌ను రహదారిపై నుంచి ఎడమ వైపు తిప్పుతున్న సమయంలో వెనుకనే వస్తున్న గుర్తు తెలియని కారు వీరిని ఢీకొట్టింది. ఈ ఘటనలో రాంబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. సురేష్, మన్మథకు గాయాలయ్యాయి. రాంబాబుకు తండ్రి, అన్నయ్య ఉన్నారు. సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

'బాల్య వివాహాలను అరికడదాం'

రణస్థలం: రాష్ట్రంలో బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో నిర్మూలించాలంటే స్థానిక ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలు అవసరమని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. మండల కేంద్రంలోని ఒక కల్యాణ మండపంలో ఐసీడీఎస్ రణస్థలం స్త్రీ, శిశు సంక్షేమశాఖ పీఓ సీహెచ్ రూన్సీబాయ్ ఆధ్వర్యంలో రణస్థలం, లావేరు మండలాల అధికారులతో బాల్య వివాహాల నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా బాల్య వివాహాలు జరిగితే అధికారులు తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని, అందుకు ప్రజా ప్రతినిధులు సహకారం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారి బి.శాంతిశ్రీ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తల నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. వివాహ రిజిస్ట్రేషన్లు తప్పనిసరిగా జరగాలన్నారు. కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ రూపొందించిన బాల్య వివాహాల నిర్మూలన గోడ పత్రికను అవిష్కరించారు. తొలుత జే.ఆర్.పురం పంచాయతీలోని గరికిపాలెం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.

మస్టర్ల మాయాజాలం

ఆమదాలవలస రూరల్: స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో శుక్రవారం డ్వామా పీడీ చిట్టిరాజు ఆధ్వర్యంలో 29 గ్రామ పంచాయతీలకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఎంబుక్‌లో వేతనదారుల వివరాలు నమోదు లేకుండానే వేతనాలు చెల్లించినట్టు గుర్తించారు. దూసి గ్రామ పంచాయతీలో ఉపాధి పనులు కల్పించలేదని వలంటీర్లు తెలియజేశారు. ఉపాధి కూలీలు పని ప్రదేశానికి రాకుండానే వారి పేర్లను మస్టర్లల్లో నమోదు చేసి, మస్టర్లు దిద్దుబాట్లు చేసినట్లు కొన్ని గ్రామాల్లో గుర్తించారు.

బీజేపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్ఈఆర్

రణస్థలం: భారతీయ జనతాపార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడుగా ఎన్.ఈశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు డి.పురందేశ్వరి నుంచి ఉత్తర్వులు జారీ అయినట్టు ఆయన శుక్రవారం తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సోదరుని ఇంటిపై దాడి

ఎచ్చెర్ల క్యాంపస్: వ్యక్తిగత కక్షలు, ఆస్తి తగాదాల నేపథ్యంలో కొత్తపేటలో శుక్రవారం బొడిగి గోవిందరావుపై సొంత సోదరులు దాడికి పాల్పడ్డారు. గ్రామస్తులు, పెద్దలు చూస్తుండగానే ఇంటిలో నిర్వ హిస్తున్న దుకాణంలో వస్తువులు చెల్లాచెదురుగా విసిరేశారు. మరో పక్క కర్రలు, ఇనుప ఊసలతో ఇంటి ముందు ఉన్న సిమ్మెంట్ రేకును, ఇంటి ముందు భాగాన్ని ధ్వంసం చేశారు. ఈ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేయగా, ఎస్ఐ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'పాఠకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం'



జిల్లా గ్రంథాలయ కమిటీ సమావేశం

శ్రీకాకుళం అర్బన్: జిల్లాలో గ్రంథాలయాలను సందర్శించే పాఠకుల సౌకర్యార్థం అన్ని మౌలిక సౌకర్యాలూ కల్పిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువ్వారి సువర్ణ అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో శుక్రవారం 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆదాయ, వ్యయాలతో కూడిన బడ్జెట్ పరిశీలన, ఆమోదం కోసం కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రూ.10 కోట్ల 24 లక్షల 44 వేల 810 తో రూపొందించిన బడ్జెట్‌కు కమిటీ ఆమోదం తెలిపింది.

పాఠకులకు అందుబాటులో పుస్తకాలు

గ్రంథాలయాల్లో పాఠకులకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని సువ్వారి సువర్ణ అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం, జిల్లాలో గల శాఖా గ్రంథాలయాలకు సాధారణ పుస్తకాలు సరఫరా చేసేందుకు ఒక్కో సబ్జెక్టులో నిష్ణాతులైన వారిని ఎంపిక చేసి వారి ద్వారా పుస్తకాలను ఎంపిక చేసి కమిటీ ఆమోదం మేరకు పుస్తక పబ్లిషర్స్, రచయితలకు ఎంపిక ఆధారంగా ఆర్డర్లు ఇవ్వడం జరిగిందని సువ్వారి సువర్ణ చెప్పారు. పుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉంచుతామన్నారు.

జెమ్స్‌లో ఫిజియోథెరపీ దినోత్సవం



ఫిజియోథెరపీ సదస్సులో సదస్సులో పాల్గొన్న జెమ్స్ సిబ్బంది

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో శుక్రవారం ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంఈ, ప్రోగ్రాం, విద్యార్థులకు సైంటిఫిక్ పోస్టర్ పోటీలు జరిగాయి. అనంతరం ఇన్‌ఫ్లామెటరీ, ఆర్థరైటిస్, రుమాటాయిడ్ ఆర్థరైటిస్‌పై అవగాహన సదస్సు జరిగింది. జెమ్స్ ఆస్పత్రిలో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాహుల్ తెలిపారు.

'విద్వేషాలు రగిలిస్తున్నారు'



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్

సోంపేట: చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేష్ యాత్రల పేరుతో ప్రాంతాల మధ్య విద్వేషాన్ని రగిలిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో సోంపేటలో పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో జరిగిన అవినీతిపై భారత ఐటీ శాఖ నోటీసులు ఇస్తే సమాధానం చెప్పకుండా బుకాయించడం చంద్రబాబుకే చెల్లిందన్నారు. చంద్రబాబు పక్కా ఆధారాలతో దొరికారు కాబట్టే ఐటీ శాఖ నోటీసులు ఇచ్చిందని స్పష్టం చేశారు. బాబును ప్రజలు నమ్మబోరని, ఆ అవినీ తి డొంక దగ్గరలోనే కదులుతుందన్నారు. లోకేష్ పాదయాత్రలో సంఘ విద్రోహ శక్తులు, రౌడీ షీట ర్లు ఉన్నారనే అనుమానం కలుగుతోందన్నారు. పుంగనూరు, భీమవరంలో హింసను ప్రేరేపించి, పోలీసులపై దాడి చేయించిన ఘనత తండ్రీకొడుకులకు దక్కుతుందన్నారు. సమావేశంలో సోంపే ట, కంచిలి ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాస్, పైల దేవదాస్ రెడ్డి, వైస్‌ఎంపీపీ రేగు ప్రేమ, ఉప స ర్పంచ్ వెంకటరమణ, నాయకుడు ఐ.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందిస్తున్న స్థానిక ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

● కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

● లావేరులో 'జగనన్నకు చెబుదాం' నిర్వహణ

ఎచ్చెర్ల: ప్రజలు చెప్పిన సమస్యను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ తెలిపారు. లావేరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లావేరు మండలంలో నిర్వహించిన జగనన్నకు చెబుతాం కార్యక్రమానికి 39 వినతులు వచ్చాయని, వీటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మండలంలో రహదారుల అభివృద్ధిపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎంపీపీ ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు, మీసాల సీతంనాయుడు, మాజీ ఎంపీపీ దన్నాన రాజీనాయుడులు మండల సమస్యలపై వినతి పత్రం అందించారు. ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు తమకు వేతనాలు పెంచాలని కోరారు. గుర్రాలపాలేం గ్రామాన్ని రెవెన్యూ విలేజ్‌గా గుర్తించాలని అక్కడి వారు కోరారు. లావేరు గ్రామానికి చెందిన ఎస్సీ కుటుంబాలు తమకు పట్టాలిచ్చారని అయితే ఇంత వరకూ స్థలాన్ని చూపించలేదని, తమ పట్టాలకు వెంటనే స్థలాన్ని గుర్తించి అందించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. తమురు కాలువకు గండి పడి చాలా కాలమవుతోందని, పూడ్చాలని తాళ్లవలస గ్రామస్తులు, బస్సు సౌకర్యం కల్పించాలని కుంకాం గ్రామస్తులు కోరారు.

ప్రజలకు వివరించాలి

ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు తెలియకపోవడం వల్లే చాలా వినతులు వస్తున్నాయని అన్నారు.

సచివాలయాలను ముందంజలో ఉంచాలి

మండలంలోని వెనుకంజలో ఉన్న సచివాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేయడానికి నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వెనుకంజలో ఉన్న 30 శాతం అంటే 220 సచివాలయాలను గుర్తించామని, లావేరు మండలంలోని 6 సచివాలయాలను గుర్తించామన్నారు. ఒకటిరెండు నెలల్లో సచివాలయాలను ముందంజలో ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ జీఆర్ రాధిక, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘువేంద్ర మీన, డీఆర్‌డీఏ పీడీ డీవీ విద్యాసాగర్, జెడ్పీ సీఈఓ వెంకటరమణ, హౌసింగ్ పీడీ గణపతి, ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ, ఇన్‌చార్జి ఆర్డీవో జయదేవ్, డీఎంహెచ్ఓ బి.మీనాక్షి, ఎంఆర్ఓ దిలీప్ చక్రవర్తి, ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పోలీసుల సంక్షేమానికి కృషి



పోలీస్ సిబ్బంది నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ ఎం.దీపిక

విజయనగరం క్రైమ్: పోలీసుల సంక్షేమానికి తాము కృషిచేస్తున్నామని ఎస్పీ ఎం.దీపిక పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం పోలీస్ సంక్షేమ దివస్ నిర్వహించి సిబ్బంది నుంచి వినతులు స్వీకరించారు. వారి వ్యక్తిగత, ఉద్యోగ సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ నెల 15వరకు ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తు గడువు

పార్వతీపురం: నేషనల్ మీన్స్‌కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు సెప్టెంబర్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ ఎన్.ప్రేమ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.డీఎస్ఈ.ఏపీ.జీఓవీ.ఇన్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం సెప్టెంబర్ 16లోగా పరీక్ష ఫీజును చెల్లించాలని, డిసెంబర్ 3న రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు తెలిపారు.

జి20 సదస్సు దేశానికి గర్వకారణం



జి20 సదస్సు నమూనాతో డీవీఎల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

శృంగవరపుకోట: ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన జి 20 శిఖరాగ్ర సదస్సు ఈ సారి భారత్‌లో జరగడం దేశానికి గర్వకారణం అని ఎస్.కోట పట్టణంలోని భవానీనగర్‌లో గల డీవీఎల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. పాఠశాల అధినేత డాక్టర్ వరలక్ష్మి సూచనల మేరకు జి20 సదస్సు లోగోను పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా జి20 శిఖరాగ్ర సమావేశం ఆవశ్యకత, ప్రయోజనాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు నిందితుల అరెస్టు



అరెస్టయిన నిందితులు

సీతంపేట: ఓ వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన ఇద్దరు నిందితులను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని సీతంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గత నెల 14న చిన్నబెత్తుపురం గ్రామానికి చెందిన సవర కిచ్చాయిని చిల్లంగి ఉందనే అనుమానంతో గ్రామస్తులు, కుటుంబసభ్యులు ముందు స్తంభానికి కట్టి కొట్టివేశారు. ఆ అవమానం భరించలేక కిచ్చాయి తన ఇంటి ముందు ఉన్న శాలలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనిపై మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసి అదే గ్రామానికి చెందిన సవర చిన్నారావు, అప్పన్నలను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నీలకంఠరావు తెలిపారు. ఇటువంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

కోడూరుమాత యాత్రకు వేళాయె..



ప్రార్థనల కోసం ఏర్పాటుచేసిన టెంట్లు

బాడంగి: మండలంలోని కోడూరులో వెలసిన కోడూరు మాత యాత్రకు వేళయింది. ఫాదర్ యుగల్ కుమార్ పర్యవేక్షణలో శనివారం జరిగే పూజలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గుహలోని మరియమాతను భక్తులు క్యూలో వెళ్లి దర్శించుకునేలా బారికేడ్లు ఏర్పాటు చేశారు. భక్తుల ప్రార్థనకు అనువుగా టెంట్లు వేశారు. బాడంగి-పిన్నవలస కూడలి నుంచి కోడూరు పుణ్యక్షేత్రానికి చేరుకునే వరకు రోడ్డును బాగుచేశారు. వాహనాల నిలిపేందుకు పార్కింగ్ ప్రదేశాలు సిద్ధంచేశారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలపైన వచ్చిన భక్తులను దాదాపు కిలోమీటరు దూరంలో దించేసి, వన్‌వే ట్రాఫిక్ ద్వారా రామచంద్రాపురం రోడ్డు వైపుగా మళ్లించేందుకు చర్యలు చేపట్టారు. యాత్ర ఏర్పాట్లను సీఐ తిరుమలరావు, ఎస్ఐ జయంతి శుక్రవారం పర్యవేక్షించారు. సిబ్బందికి సూచనలిచ్చారు.

విజయనగరంలో ఆధునిక బస్టాప్

- ఎత్తుబ్రిడ్జిపై ప్రయాణికులకు ప్రత్యేక వసతులు
- తాగునీరు, మరుగు, ఏటీఎం సదుపాయం
- ప్రైవేటు సంస్థతో కార్పొరేషన్ ఒప్పందం



రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద ఏర్పాటు చేయనున్న ఆధునాతన బస్టాప్ నమూనా

విజయనగరం: అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న విజయనగరం కార్పొరేషన్ పరిధిలో రాజీవ్ గాంధీ సర్కిల్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ సిద్ధమైంది. విశాఖ-రాయపూర్, విశాఖ - పాలకొండ మార్గాలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే సర్కిల్‌లో వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలకు సాగించే వారికి అవసరమైన సదుపాయాలు కల్పించే దిశగా విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపడుతోంది. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆలోచనలతో సర్కిల్ నుంచి విశాఖకు వెళ్లే మార్గంలో రూ.25 లక్షల వ్యయంతో ప్రయాణికుల సౌకర్యార్థం అధునాతన బస్టాప్‌తో పాటు ఫుట్‌పాత్, సమీపంలో గార్డెన్ ఏర్పాటు చేయనున్నారు.

రూ.15 లక్షల వ్యయం

30 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పు విస్తీర్ణంలో ఓ ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన బస్టాప్‌లో ప్రయాణికులు సేదదీరేందుకు ఫ్యాన్‌లు, మినరల్ వాటర్ సమకూర్చనున్నారు. పురుషులు, స్త్రీలకు వేర్వేరుగా మరుగు సదుపాయం, ప్రయాణికుల సౌకర్యార్థం ఏటీఎం సౌకర్యం కల్పించనున్నారు. సదరు ప్రైవేటు సంస్థకు వారి ప్రకటనలు ప్రదర్శించుకునేలా అవకాశం కల్పించేందుకు విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకోసం రూ.15 లక్షల వరకు వ్యయం అవుతుందని కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులు అంచనాలు రూపొందించారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించడంతో పాటు ఉత్తరాంధ్రుల ఇలవేల్పు పైడితల్లమ్మవారి జాతర మహోత్సవంలోగా పనులు పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నారు.

11న జిల్లా స్థాయి యువజనోత్సవాలు

పార్వతీపురంటౌన్: జిల్లా స్థాయి యువజనోత్సవాలు (సాంస్కృతిక పోటీలు) ఈనెల 11న పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం పరిధిలో రాయగడ రోడ్, జట్టు ఆశ్రమంలో నిర్వహిస్తున్నట్లు సెట్విజ్ సీఈఓ బి. రామగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువజనోత్సవాలలో భాగంగా సాంస్కృతిక విభాగంలో జానపద నృత్యాలు (బృందం), జానపద గీతాలు (బృందం), జానపద నృత్యాలు (సోలో), జానపద గీతాలు (సోలో), జీవిత నైపుణ్య విభాగంలో స్టోరీ రైటింగ్ (సోలో), పోస్టర్ మేకింగ్ (సోలో), డిక్లరేషన్ (సోలో), ఫొటోగ్రఫీ (సోలో), వన్ మినిట్ - పర్యావరణ పరిరక్షణ (సోలో), ఆరోగ్యం, శరీర దృఢత్వం విభాగంలో యోగా ప్రదర్శన (బృందం) పోటీలు నిర్వహించనున్నామన్నారు. ఈ పోటీలలో 15-29 సంవత్సరాల మధ్య వయస్సున్న యువతీయువకులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు రాష్ట్రస్థాయి యువజనోత్సవాలలో పాల్గొనేందుకు అర్హులవుతారని, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు జాతీయ స్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయి యువజనోత్సవాలలో పాల్గొనదలచిన వారు ముఖ్యకార్య నిర్వహణాధికారి, సెట్విజ్, కంటోన్మెంట్, విజయనగరం కార్యాలయయానికి నేరుగా గాని లేదా సెట్విజ్ ఎట్‌ద రేట్ ఆఫ్ యాహూ.కామ్/వాట్సాప్ ఫోన్ 9849199384, 8247554334 నంబర్లకు గాని ఈనెల 10వతేదీన సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు పంపాలని సూచించారు. దరఖాస్తులు మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనే అభ్యర్థుల పేర్లు, ఇతర వివరాల నమోదు చేసుకునేందుకు మరిన్ని వివరాలకోసం ఫోన్9849199384, 8247554334 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ట్రాఫిక్ ఎస్సై చొరవతో తప్పిన ప్రమాదం



ప్రమాదానికి గురైన అరబిందో బస్సు

విజయనగరం క్రైమ్: ట్రాఫిక్ ఎస్సై ఎం.రాజు చొరవతో సిబ్బంది సమయానుకూలంగా స్పందించడంతో ప్రైవేట్ కంపెనీ బస్సులో ఉన్న ఉద్యోగులకు ప్రమాదం తప్పింది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. అరబిందో కంపెనీకి సంబంధించిన బస్సు విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శుక్రవారం తమ కంపెనీ ఉద్యోగులను తీసుకుని వెళ్తుండగా ఇంజిన్‌లో సాంకేతిక లోపం కారణంగా పొగలు, మంటలు వచ్చాయి. దీంతో అక్కడ ట్రాఫిక్ రెగ్యులేషన్ విధులు నిర్వహిస్తున్న ఎస్సై, సిబ్బంది చొరవ తీసుకుని ఆటోడ్రైవర్స్ సహకారంతో బస్సులో ఉన్న ఉద్యోగులను సురక్షితంగా కిందికి దింపి, ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేశారు. అనంతరం రహదారి మధ్యలో ఆగిన బస్సును ఆటోడ్రైవర్ల సహకారంతో పక్కకు తొలగించి, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ చర్యతో ట్రాఫిక్ ఎస్సై రాజును స్థానికులు, సిబ్బంది అభినందించారు.

25 నుంచి వ్యవసాయ కార్మిక మహాసభలు

విజయనగరం పూల్‌బాగ్: ఈనెల 25 నుంచి 27 వరకు బాపట్లలో జరిగే 22వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయు) జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక అమర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికీ గ్రామీణ ప్రజల్లో అత్యధిక మంది వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారన్నారు. వారిలో ఎక్కువ మంది గిరిజనులు, దళితులు ,వెనుకబడిన కులాల వారు ఉన్నారని, వారికి నేటికీ అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భూస్వామ్య పెత్తందారీ దోపిడీ నుంచి విముక్తి కోసం 90 సంవత్సరాల క్రితమే వ్యవసాయ కూలీ సంఘం ఆవిర్భవించిందన్నారు.

కళాశాల హాస్టల్‌లో విద్యార్థిని ఆత్మహత్య

చీపురుపల్లిరూరల్: చీపురుపల్లి మండలంలోని కరకాం గ్రామానికి చెందిన విద్యార్థిని మీసాల రమ్య (16) విశాఖలోని బోయపాలెంలో గల ఓ ప్రైవేట్ కళాశాల హాస్టల్‌లో ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు విద్యార్థిని రమ్య కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. వేలాది రూపాయలు కళాశాల ఫీజులు చెల్లిస్తున్నా కష్టపడి చదవలేకపోతున్నానని మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడింది.

పురుగుమందు తాగి వ్యక్తి...

మక్కువ: మండలంలోని శంబర గ్రామానికి చెందిన తీళ్ల భాస్కరరావు (50) గురువారం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. భాస్కరరావు కొంతకాలంగా మద్యానికి బానిసై, కుటుంబాన్ని సరిగా చూసుకోకపోవడంతో భార్య గౌరమ్మ మందలించింది. దీంతో మనస్తాపానికి గురై పురుగు మందుతాగేశాడు. ఈ విషయం గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటిన శంబర పీహెచ్‌సీకి తరలించి, వైద్యసేవలు అందించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం సాలూరు సీహెచ్‌సీకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వివాహిత..

కురుపాం: మండలంలోని గుమ్మిడిగూడ పంచాయతీ గుజ్జుపాడు గిరిజన గ్రామానికి చెందిన వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటనపై కురుపాం ఎస్సై సీహెచ్ ప్రసాద్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బిడ్డిక కళావతి కుటుంబ కలహాలతో ఈ నెల 3వ తేదీన క్రిమిసంహార మందు తాగేసింది. ఈ విషయం గమనించిన బంధువులు కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురాగా చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం 4వ తేదీన పార్వతీపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మూడు రోజుల పాటు ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె మృతి చెందింది. ఈ మేరకు పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

రహదారులపై అక్రమ కట్టడాలను తొలగించాలి

పార్వతీపురం: రహదారులపై అక్రమ కట్టడాలను తొలగించాలని కోరుతూ పార్వతీపురం మన్యం జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావుకు సీపీఐ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సాలూరు, పాలకొండ పట్టణాల్లోని రహదారులపై అక్రమ కట్టడాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని తక్షణమే తొలగించాలని కోరారు. అక్రమ కట్టడాల వల్ల వర్షాలు కురిస్తే రహదారులు చెరువుల్లా మారుతున్నాయని పేర్కొన్నారు.

జ్ఞాన భూమిలో వివరాలు పొందుపరచాలి

పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలో కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్ కళాశాల లాగిన్‌లో 2023-24 విద్యాసంవత్సరానికి కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల పూర్తి వివరాలను పునరుద్ధరణ చేసుకునేందుకు జ్ఞానభూమి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమం, సాధికారత శాఖాధికారి మహమ్మద్ గయాజుద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సుల వారీగా 2017-18 నుంచి 2021-22 విద్యాసంవత్సరం వరకు కళాశాల విద్య పనితీరు పొందుపరచాలన్నారు. పునరుద్ధరణ చేసుకునేందుకు ఈనెల 10వ తేదీ వరకు కళాశాలలకు అవకాశం కల్పించినట్లు ప్రకటనలో తెలిపారు.

అభివృద్ధిబాటలో రాజాం

- రోడ్ల నిర్మాణానికి రూ.42.01 కోట్లు మంజూరు
- ఇప్పటికే రూ.30 కోట్లు విడుదల
- జోరుగా రాజాం పట్టణ రహదారుల విస్తరణ పనులు
- 80 అడుగుల రహదారి నిర్మాణం
- ఉల్లివలస నుంచి రాజాం మీదుగా సంకిలికి కొత్త రోడ్డు
- దీనికోసం మరో రూ.12.01 కోట్లు మంజూరు



తొలివిడతలో విస్తరించిన రాజాం పట్టణ రోడ్డు

రాజాం: జిల్లాలో పారిశ్రామికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందుతున్న రాజాం ప్రాంత అభివృద్ధిపై జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోంది. గత టీడీపీ ప్రభుత్వం విస్మరించిన రాజాం పట్టణ రోడ్ల నిర్మాణాలను దశలవారీగా పూర్తిచేస్తోంది. శ్రీకాకుళం రోడ్డులో హీరో హోండా షోరూం నుంచి బొబ్బిలి రోడ్డులోని పోలిపల్లి పైడితల్లి అమ్మవారి గుడివరకు రూ.10 కోట్ల వ్యయంతో కొత్తగా రోడ్డు నిర్మించింది. గతంలో 30 అడుగుల వెడల్పు మాత్రమే ఉండే రహదారిని 80 అడుగుల మేర విస్తరించడంతో పాటు అండర్ డ్రైనేజీ, సెంట్రల్ డివైడర్, స్ట్రీట్‌లైన్ సదుపాయాలు కల్పించింది. ఈ ఏడాది జనవరి నెలలో అంబేడ్కర్ కూడలి నుంచి పాలకొండ రోడ్డులో జీఎంఆర్‌ఐటీ వరకూ, బొబ్బిలి కూడలి నుంచి చీపురుపల్లి రోడ్డులోని గాయత్రీకాలనీ వరకూ 80 అడుగుల రోడ్డు నిణానికి రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో 80 అడుగుల మేర రోడ్డు లైనింగ్ పనులు పూర్తిచేసిన అధికారులు బీటీ రోడ్డు నిర్మాణానికి సిద్ధం చేశారు. తాజాగా రాజాం మండల పరిధి ఉల్లివలస నుంచి బొద్దాం పెనుబాక గ్రామాలను కలుపుతూ రాజాం పట్టణం మీదుగా ఉంగరాడమెట్ట, సంకిలి గ్రామాల వరకూ డబుల్‌రోడ్డు నిర్మాణానికి రూ.12.01 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో 24 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మితం కానుంది. తొలివిడతగా రూ.9 కోట్ల వ్యయంతో ఉంగరాడ మెట్ట వద్ద రాజాం జీఎంఆర్ ఐటీ నుంచి సంకిలి వరకు సుమారు 21 కిలోమీటర్ల మేర సాగే రోడ్డు పనులకు ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే కంబాల జోగులు కొబ్బరికాయకొట్టారు.

అనువైన మార్గం..

రాజాం రహదారి విస్తరణతో పాటు అనుసంధాన రోడ్డు నిర్మాణంతో వ్యాపారలావాదేవీలు పెరిగే అవకాశం ఉంది. రాజాం నుంచి పాలకొండ, రాయగడ, ఒడిశా, పాతపట్నం, సీతంపేట ప్రాంతాలతో పాటు ఇటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు రవాణా సదుపాయం, రహదారి సదుపాయం మెరుగుపడనుంది. అధికంగా కూరగాయలు సాగుతో పాటు వాణిజ్య పంటలైన పత్తి, బొప్పాయి, మొక్కజొన్న, డ్రాగన్‌ఫ్రూట్స్ వంటి పంటలు ఎగుమతి చేసుకునే అవకాశం ఉంటుంది.

పోటెత్తిన బండిగెడ్డ



రేగిడి: గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు రేగిడి మండలంలోని బండిగెడ్డ, ఆకులలోవ కట్టగెడ్డలకు వరదనీరు పోటెత్తింది. రేగిడికి వెళ్లే రోడ్డుపై నుంచి నీరు ప్రవహించడంతో పాటు, లింగాలవలస, అంబఖండి, వన్నలి, ఉప్పర్నాయుడువలస, అక్కన్నఅగ్రహారం తదితర గ్రామాల్లోని పంట పొలాలు ముంపునకు గురయ్యాయి.

గొడౌన్ల పరిశీలన



కర్లాం పీఏసీఎస్ ఆవరణలో నిర్మించిన గొడౌన్‌ను పరిశీలిస్తున్న మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్ పాండే

చీపురుపల్లి: రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్ పాండే చీపురుపల్లి మండలం కర్లాం పీఏసీఎస్ ఆవరణలో నిర్మిస్తున్న గొడౌన్లను శుక్రవారం పరిశీలించారు. పీఏసీఎస్ పనితీరు, గొడౌన్ వినియోగంపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. చీపురుపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని సందర్శించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జనార్దన్‌తో మాట్లాడారు. కోల్డ్ స్టోరేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలి

- ఏపీ ప్రకృతి వ్యవసాయం ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ విజయ్‌కుమార్



కలెక్టర్ నాగలక్ష్మితో భేటీ అయిన విజయ్‌కుమార్



అధికారులతో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

విజయనగరం ఫోర్ట్: జిల్లా అంతటా ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని ఏపీ ప్రకృతి వ్యవసాయం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి. విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయ విస్తరణకు రైతులను శాస్త్రవేత్తలుగా రుపొందించేందుకు ప్రణాళిక తయారు చేయాలని కోరారు. జిల్లా పర్యటనకు శుక్రవారం వచ్చిన ఆయన ముందుగా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌తో భేటీ అయ్యారు. జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న ప్రకృతి వ్యవసాయం, దాని విస్తరణ అవకాశాలపై చర్చించారు. అనంతరం కలెక్టర్ సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులు, మోడల్ మేకర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శతశాతం ప్రకృతి వ్యవసాయం చేసేదిశగా కృషి చేయాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న విద్యావంతులైన రైతులను ఎంపిక, చేసి పులివెందులలో నాలుగేళ్ల పాటు శిక్షణ ఇప్పించి రైతు శాస్త్రవేత్తగా తయారు చేయాలని సూచించారు. జిల్లాలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికను మార్చాల్సి ఉందని చెప్పారు. వర్షాలకు అనుగుణంగా పంటల ప్రణాళికను మార్పు చేయాలని, ప్రకృతి సేద్యాన్ని కేవలం వ్యవసాయానికే పరిమితం చేయకుండా, మత్స్య సాగు లాంటి ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ప్రోత్సహించాలని చెప్పారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. తారకరామారావు, ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా మేనేజర్ ఆనందరావు, ఎ.డి ప్రకాశరావు, హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కృషి అభినందనీయం

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు, ఆర్డీఓ హేమలత

పార్వతీపురంటౌన్: పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కృషి అభినందనీయమని ఎమ్మెల్యే జోగారావు ప్రశంసించారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇటీవల పార్వతీపురం ప్రాంతంలో కురిసిన కుంభవృష్టికి నీట మునిగిన పలు లోతట్టు ప్రాంతాల ప్రజల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లగా తక్షణమే స్పందించారని చెప్పారు. ఈ మేరకు రాష్ట్ర విపత్తుల శాఖకు నివేదించి అత్యవసరంగా నిధులు మంజూరు చేయిస్తూ ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వులను విడుదల చేయించడమే కాకుండా పురపాలక సంఘంలో బాధితులకు నిత్యావసర సరుకుల 25 కేజీల బియ్యం, ఆయిల్ ప్యాకెట్, ఉల్లిపాయలు, రూ.2 వేలు ఆర్థిక సహాయాన్ని కలెక్టర్ నిషాంత్‌కుమార్ అందజేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, మున్సిపల్ కమిషనర్ రామప్పల నాయుడు, తహసీల్దార్ శివన్నారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

24గంటల వ్యవధిలోనే సహాయం

వరద బాధితులకు 24 గంటల్లోనే సహాయం అందజేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. 25కేజీల బియ్యం, ఆయిల్ ప్యాకెట్లు, ఉల్లిపాయలు, రూ.2వేల నగదు, బంగాళదుంపలు, కందిపప్పును ఎమ్మెల్యే జోగారావు, ఆర్డీఓ కె. హేమలతలు బాధితులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, అందులో భాగంగా అత్యవసర సహాయంగా నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని అందించినట్లు చెప్పారు. పార్వతీపురం ప్రాంతం భవిష్యత్‌లో ముంపు బారిన పడకుమా శాశ్వత చర్యలు చేపట్టేందుకు కృషిచేయనున్నట్లు తెలిపారు.

కేటరింగ్ టెక్నాలజీ అండ్ అప్‌లైడ్ న్యూట్రిషన్‌లో శిక్షణ

పార్వతీపురం: కేటరింగ్ టెక్నాలజీ అండ్ అప్‌లైడ్ న్యూట్రిషన్‌లో ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు తిరుపతి స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కేటరింగ్ టెక్నాలజీ అండ్ అప్‌లైడ్ న్యూట్రిషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రమణ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతిలోని జూపార్క్ వద్ద ఉన్న భారత పర్యటక శాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖలతో సంయుక్తంగా ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, ఐటీఐ ఉత్తీర్ణులై 18 నుంచి 28 సంవత్సరాల వయస్సు కలిగిన యువత దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజనం , వసతి కల్పించనున్నారని పేర్కొన్నారు. ఈ నెల 15లోగా హెచ్‌టీటీపీఎస్://ఆర్‌బీ.జీవై/6జేయూడీఎస్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకోసం ఫోన్ 9160912690, 9100558006, 9032697478 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

రావివలసలో పులి పంజా

- కోడిదూడను హతమార్చిన బెబ్బులి



రావివలసలో పులిదాడిలో చనిపోయిన కోడిదూడను పరిశీలిస్తున్న అటవీశాఖ సిబ్బంది



రావివలస సమీపంలో పులి పాదముద్ర

బాడంగి: విజయనగరం జిల్లా బాడంగి మండలం రావివలస గ్రామంలోని కొల్లి నారాయణమ్మ పశువుల శాలపై గురువారం అర్ధరాత్రి పులి పంజావిసిరింది. కోడిదూడను సమీపంలోని తోటల్లోకి లాక్కుపోయి పీక కొరికి హతమార్చింది. గతేడాది కూడా ఇదే గ్రామంలోని తోటలోని పశువులపై దాడిచేసి ఆవును పొట్టనపెట్టుకుంది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు శ్రీనివాసరావు, స్వప్న, కిరణ్, ఏబీఓ మంగమ్మ, ఎస్ఐ ఆర్.జయంతి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పాదముద్రలను పరిశీలించి పులివిగా నిర్ధారించారు. రావివలస, పరిసర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన



మాట్లాడుతున్న జిల్లా ఉపాధి అధికారిణి డి.అరుణ

విజయనగరం అర్బన్: జిల్లా ఉపాధి కార్యాలయం, ప్రభుత్వ ఐటీఐ సంయుక్త నిర్వహణలో స్థానికంగా శుక్రవారం జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. డెక్కన్ ఫైన్ కెమికల్స్, అరబిందో ఫార్మా యూనిట్-14, ఎస్‌బీఐ కార్డు సంస్థ, యూనియన్ బ్యాంక్ కార్డ్స్ (టీమ్ లీజ్) సంస్థలు పాల్గొన్న జాబ్ మేళాకు జిల్లా వ్యాప్తంగా 228 మంది హాజరయ్యారు. వారిలో 72 మందిని తదుపరి రౌండ్‌కు ఎంపికయ్యారని జిల్లా ఉపాధి అధికారిణి డి.అరుణ తెలిపారు. జాబ్‌మేళా నిర్వహణలో ప్ర భుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ టి.గిరి, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఎస్.గోవిందరావు, సంస్థల హెచ్‌ఆర్ ఎల్.సంతోష్, దీపికా, ఎం.యశ్వంత్ బాబు, జిల్లా ఉపాధి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.